# అన్నారం అడవుల్లో పెద్దపులి సంచారం



7 లో

సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 17 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 15



తెలంగాణ కోసం 10 లక్షల కోట్లు ఖర్చు చేసినాం

బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా

కాంగ్రెస్ కు ఏడాదిలోనే అసంతృప్తి సెగలు

దయనీయ పరిస్థితి లో ప్రభుత్వం పని చేస్తుంది

బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయి

శాసన మండలి ప్రాధాన్యతను తగ్గించేలా

బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయి

మూడు స్థానాలలో బీజేపి పోటీ చేస్తుంది

కేంద్ర మంత్రి, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు

జి. కిషన్ రెడ్డి




# బీజేపికి సానుకూల ఫలితాలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్, బిజేపికి సానుకూల ఫలితాలు వస్తున్నాయని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27 వ తేదిన జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజేపి మూడు స్థానాలలో పోటీ చేస్తుందని చెప్పారు. మూడు స్థానాల్లో బిజేపికి సుహృద్భావ వాతావరణం కనిపిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు అన్ని వర్గా ల ప్రజలు కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత తో ఉన్నారని పేర్కొన్నారు. బీజేపి ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు, ప్రజలకు అండగా ఉండాలనే మూడు స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పట్టింపు , సానుభూతి అండగా ఉండే శక్తి ఉందని అందుకే తాము పోటీలో ఉన్నామని తెలిపారు. సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుండి పోటీ చేస్తున్నారని తెలిపారు. బీజేపి అభ్యర్థిగా రంగంలో ఉన్నారని చెప్పారు. మెదక్ , నిజామాబాద్, అదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ మిగతా 2లో..

# పేరూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

4 లో







7 లో

## ఏకశిల కాలేజీ విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన లెక్చరర్

కాలేజి ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థిని కుటుంబ సభ్యులు

# మేడారంలో కొనసాగుతున్న భక్తుల సందడి..

ఆదివారం భారీసంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నభక్తులు

7 లో





# బీజేపికి సానుకూల ఫలితాలు

మొదటి పేజీ తరువాయి..

నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రుల నియోజ కవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారని ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల అశీస్సులతో విజయం సాధిస్తామన్నారు. బిజేపికి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలు ఇవ్వబోతున్నాయని తెలిపారు.

### ఏడాది లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై అసంతృప్తి సెగలు...

బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా కాంగ్రెస్ ఏడాది లోనే అసంతృప్తి సెగలు తగులుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని చెప్పారు. ప్రతి వారానికి ఒకసారి వైఫల్యాలను మళ్లించేందుకే ప్రజల్లో వ్యతిరేఖతను దృష్టిలో పెట్టుకొని కొత్త అంశాల వైపు మళ్లిస్తూ సీఎం వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ పట్ల వ్యతిరేకతతో గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారని ఆ మార్పు రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు, రాహుల్ ప్రసంగాలతో మభ్యపెట్టడం వల్ల అధికారంలోకే వచ్చారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్యారంటీలు హామీలు అమలు చేయడంలో ఇచ్చిన మాట నిలబెట్టు కోవడంలో కాంగ్రెస్ పూర్తి వైఫల్యం చెందిందన్నారు. రైతులు కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అసంతృప్తి బాహాటంగానే వెళ్లగక్కుతున్నారని చెప్పారు. ప్రతి వారం ఢీల్లీకి వెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకు వచ్చి మోదీ, బీజేపి లపై విమర్శలు చేయడం తప్ప ఆయన చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదన్నారు. రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కేలా వైఫల్యాల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

### బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయి...

బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోది ప్రభుత్వం డిఎలు ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. కానీ రాష్ట్రంలో అతీగతీ లేదన్నారు. బీఆర్ఎస్ అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి కుటుంబం అంతా దోచుకున్నదని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దిశలో పాలిస్తుందని తెలిపారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అప్పుల పాలు చేశాయన్నారు. భూములు అమ్ముదాం, అప్పుల పైనే ప్రభుత్వానికి దృష్టి ఉందని చెప్పారు. హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ప్రభుత్వానికి ఒక కార్యచరణ ప్రణాళిక , రోడ్ మ్యాప్ లేదన్నారు. ఎక్కువ రోజులు ఆరోపణలు, విమర్శలు చేసినంత మాత్రన తెలంగాణ ప్రజల



కడుపు నిండదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తించుకోవాలన్నారు.

### శాసన మండలి ప్రాధాన్యతను త గ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు...

శాసన మండలి ప్రాధాన్యత ను తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సభ్యులందరిని మూకుమ్మడి గా బీఆర్ఎస్ లో చేర్చుకున్నారని తెలిపారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉద్దేశ్యాలను దెబ్బతీశారని చెప్పారు.కౌన్సిల్ ఉద్దేశ్యం ఉపాధ్యా యులు, ఉద్యోగుల సమస్యలను లేవత్తుతామన్నారు.సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలతో రాజ్యాంగ నిర్మాతలు కౌన్సిల్ కు రూప కల్పన చేశారని చెప్పారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం, స్థానిక సంస్థల ఉద్యోగుల కోసం అదనపు అవకాశాలను కల్పించారు. వీరి నేతృత్వంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ లో శాసన సభ చట్టం చేసి పంపిస్తే దాని పైన మరింత లోతుగా విశ్లేషణ పంపిస్తే వాటి పైన విద్యావంతులు మరిన్ని సూచనలు చేసి ప్రభుత్వానికి పంపించే వారన్నారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసన మండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపి పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసిలో పని చేసిన సంఘాలు ప్రత్యేక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయన్నారు. వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

### ఏ ఒక్క బీసీ సంఘమైన సర్వేకు ఆమోదం తెలిపారా ....

ఏ ఒక్క బీసీ సంఘమైన కాంగ్రెస్ చేసిన సర్వే కు ఆమోదం తెలిపారా అని ప్రశ్నించారు. బిజేపి కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపి ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా అని అడిగారు. తాము కుంభ కోణాలు, అవినీతి ని ఎప్పటికి సహించబోమన్నారు. ప్రజలు కూడా అదే



కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

### తెలంగాణ కోసం 10 లక్షల కోట్లు ఖర్చు చేసినాం...

తెలంగాణ కోసం 10 లక్షల కోట్లు ఖర్చుచేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మరో 10 లక్షల కోట్లు రుణాల రూపంలో ఇచ్చామని కేంద్ర మంత్రి చెప్పారు. రామగుండంలో 7 వేల కోట్ల తో యూరియా యూనిట్ , కాజీపేట లో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం 1.20 లక్షల కోట్లు, 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని పేర్కొన్నారు. రామప్ప దేవాలయానికి 150 కోట్లు యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్దరణ , కొమురవెల్లి రైల్వే స్టేషన్ , సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి 1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటిఎస్ కు పచ్చజెండా , ఎన్టీపిసి 850 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువుల పై 60 వేల కోట్ల సబ్సిడీ , కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయతీలకు 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు , జహీరాబాద్ లో ఇండస్ట్రీ యల్ పార్క్ , ఐదే కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

### బయ్యారం పై కేంద్రం ప్రకటన చేయలేదు....,

బయ్యారం పై కేంద్రం ప్రకటన చేయలేదని కేంద్ర మంత్రి, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తెలిపారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్ , హరీష్ లు చంకలు గుద్దుకున్నారని తెలిపారు. బయ్యారం సంస్థ స్థాపించాలంటే లాభమా , నష్టమా అనే సర్వే ప్రకారం ముందుకు వెళ్లతామన్నారు. వాస్తవంగా ఆ సంస్థ రావాలనే తనకూ ఉందని కానీ స్టీల్ లభ్యత ఉండదని తెలిసిన తరువాత డబ్బును నష్టం చేయలేమని కేంద్ర మంత్రి, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తెలిపారు.

# మురికివాడలు లేని సుందర నగరమే నా ధ్యేయం

**ప్రజల వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తా**

**ప్రజలకు సుభిక్ష, సుపరిపాలన దిశగా పనిచేస్తున్న**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**పార్టీ పునర్నిర్మాణంలో అందరు పునర్ అంకితమై పని చేయాలి**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ , ఫిబ్రవరి 16 ,మేజర్ న్యూస్ సూర్య: రెండో అతిపెద్ద రాజధా నిగా ఉన్న హనుమకొండ, వరంగల్, ఖాజీపేట నగరాన్ని మురికి వాడలు లేకుండా చేయడమే ప్రధాన ధ్యేయం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ, జ్యోతి బసు కాలనీ, యాదవ నగర్ కాలనీలలో విస్తృత పర్యటన చేశారు. ఆయా కాలనీలలో పర్యటిస్తూ ప్రజల ను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలకు శాశ్వత మార్గాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి వార్డులో





స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల వద్ద పాలన కొనసాగిస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సుభిక్ష సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి , మంత్రివర్గం సహచర ఎమ్మెల్యేలందరం పనిచేస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ పథకాల అమలులో భేద తారతమ్యాలు లేకుండా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పరిపాలనపరమైన సలహాలు ఇవ్వాల్సిన ప్రతిపక్షాలు నిత్యం ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో నిమగ్నమై ఉందని ఎద్దేవా చేశారు. నాలుగో డివిజన్ పరిధిలో ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణమైన సైడ్ డ్రైన్ ల నిర్మాణమైన మంచినీటి మరియు విద్యుత్ సుందరి కరణ పనులన్నింటినీ దశలవారీగా చేసిప్రతి డివిజన్ ను మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో కూడా నాయకులు కార్యకర్తలు సమన్వయంలోపం లేకుండా చూసుకుంటూ, అంకితభావంతో పనిచేయాలని కొత్త,పాత బేధాలు లేకుండా ముందుకు వెళ్లాలని హితవు పలికారు. వార్డులో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను తుచా తప్పకుండ క్షేత్ర స్థాయిలో ఆచరకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కుమార్



యాదవ్,డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, నాయకులు తోట రమేష్, మొహమ్మద్ గౌస్, సోషల్ మీడియా మహేష్, శివ, తేజ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.





## విజ్ఞాన విహారయాత్రలో కోటగుళ్లను సందర్శించిన సిరిసిల్ల విద్యార్థులు

గణపురం రూరల్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండి లింగంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజ్ఞానవిహారాయాత్రలో భాగంగా కోటగుళ్లను సందర్శించారు. ఆలయ విశిష్టతను శిల్ప సౌందర్య గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు.ఈ యాత్రలో పాఠశాల హెచ్ఎం రాజు ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, సుజాత, శివకుమార్, రూప, నవ్య, రేణుక, పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



గణపురం రూరల్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: లక్ష్మీనరసింహస్వామి పెయింటింగ్ యూనియన్ మాజీ కోశాధికారి ఎస్ కే రబ్బాని ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆరోగ్య పరిస్థితి మెరుగవడంతో గణపురం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా తనతో కలిసి పని చేసిన యూనియన్ సభ్యులు తమ వంతు సాయంగా ఎస్.కె రబ్బాని కి లక్ష్మి నరసింహ పెయింటింగ్ యూనియన్ సభ్యులు రూ 10 వేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ ఫిబ్రవరి16 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని నంద నాయక్ తండా గ్రామంలో భూక్య వీరేందర్,భూక్య విజయ,బాధవత్ రమణి,బాధవత్ దంజ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాలను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున పంపగా,మృతుల కుటుంబాలకు రూ.20 వేలను మండల నాయకులు అల్లం మర్రెడ్డి,జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్ అందచేశారు. కార్యక్రమంలో కందికొండ రాజ్ కుమార్,యాగోని రజనికాంత్,మూగల మహేష్,తుప్పరి ఉదయ్,బానోతు రాఘవేంద్ర,ప్రభాకర్, మాజీ సర్పంచులు బాధావత్ అమ్మి, పంతులు,కేలోతు సరోజ,స్వామి చౌహాన్ ,ధర్మంషోత వీరన్న,భూక్య రమేష్,సాయిలి స్వామి,వాంకుడోత్ రాజు, తిరుపతి, కొమురయ్య, కృష్ణ,వీరన్న,రాంబాబు,మండల రవి, బాలాజీ,నరేష్, భాను, రమేష్, చంద్రబాన్, రెడ్డి,నరసింహ,నరేష్, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలి



### టి ఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్, జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్

### అక్రిడిటేషన్ కల్గిన జర్నలిస్టులకు పాస్ ఇవ్వాలి

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి16 మేజర్ న్యూస్ (సూర్య): కోవిడ్ మహమ్మారి సమయంలో రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టి ఎస్ జె యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ అధ్వర్యంలో యూనియన్ సభ్యులతో కలిసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ని కోరారు. ఆదివారం నల్గొండ,ఖమ్మం, వరంగల్,ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డి ని టి ఎస్ జె యు నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికి రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి అక్రిడిటేషన్ జర్నలిస్టులందరు వార్తలు, కథనాలు,తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేసే జర్నలిస్టులకు తక్షణమే రైల్వే శాఖ రాయతిపాసులను ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్,ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం,కందికొండ గంగరాజు,నీరుటి శ్రీహరి, మంచోజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు రాజకీయాలు మాని

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి





రాయపర్తి, ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆమె అనుచరులు కక్ష సాధింపు రాజకీయాలు మాని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని బిఆర్ఎస్ నాయకులు మునావత్ నర్సింహ నాయక్, పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి,రంగు కుమార్ గౌడ్ హితవు పలికారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13 న మైలారం గ్రామంలో గ్రామదేవతలు దుర్గమ్మ,మారెమ్మ బోనాల పండుగ ఉత్సవాలలో జరిగిన ఘర్షణలలో బిఆర్ఎస్ నాయకుల తప్పేమీ లేకున్నా కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు బనయించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని మరిచి అడ్డగోలు రాజకీయాలు చేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఇప్పటికైనా నీచ రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పూస మధు,బందెల బాలరాజు,తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య, గజవెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, ఎండీ అక్బర్, కొమ్ము రాజు, చెడుపాక కుమార్, ఉబ్బని సింహాద్రి, జగన్, మైస వెంకటేశం, ఐత రవి, పిరని రాజు, చేడుపాక ఎల్లయ్య, జంగిలి నరేష్, పాల్గొన్నారు..

## నాపట్టా భూమిలో దౌర్జన్యంగా పంట వేశారు

### హద్దు రాళ్లను తొలగించడం వల్ల పంటను ధ్వంసం చేశాను

### అక్కపల్లి గూడెం రైతు పగిడిపల్లి ఎల్లయ్య



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి16, మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెంగ్రామ పరిధిలోని ఇప్పగూడెం గ్రామ శివారున గల 1376 సర్వే నెంబర్ లో పగిడిపల్లి గోపయ్యకు చెందిన 3 ఎకరాల 22 గుంటల భూమిఅలాగే గ్రామంలోని 405 సర్వేనెంబర్ లోని 2 ఎకరాల భూమి మొత్తం కలిసి 5 ఎకరాల 22 గుంటల భూమిని గంప గుత్తగా 3 లక్షలకు 2004 లో గోపయ్య వద్దనుంచి తాను కొనుగోలు చేయడం జరిగిందని పగిడిపల్లి ఎల్లయ్య ఆదివారం తెలిపారు.ఈ నెల 14 పంట ధ్వంసం చేసిన విషయంపై యార రాజు పోలీస్ స్టేషన్ ఎల్లయ్యపై ఫిర్యాదు చేయడం జరిగింది. తాను గతంలో యార రాజు కంటే ముందే తాను గోపయ్య వద్ద భూమి కొనడం జరిగిందని అభూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్ తనవద్ద ఉందని రైతు బంధు కూడా పడుతుందని పేర్కొన్నారు.గోపయ్యకు సంబందించిన సర్వే నెంబర్ 405 లో 5 ఎకరాల్లో తాను 2 ఎకరాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత యార రాజు అనే వ్యక్తి మిగిలిన 3 ఎకరాల భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తాను ఇప్పటికి కాస్తులో ఉన్నానని గోపయ్య మృతి చెందిన తరువాత యార రాజు తన భూమిలో 30 గుంటలు దున్నుతున్న క్రమంలో రాజు తనకు గొడవలు జరిగి పోలీసు స్టేషన్ లో కేసు పెట్టడం జరిగిందని పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడం జరిగిందన్నారు.హద్దులు పాతిన తరువాత కూడా యార రాజు హద్దులు తొలగించిదౌర్జన్యంగా తన భూమిలో 30 గుంటలు దున్ని పంట వేయడం వల్ల ఈ నెల 14 న తన భూమి వరకు వేసిన పంటను ధ్వంసం చేయడం జరిగిందని ఎల్లయ్య వివరణ ఇచ్చారు.ఎవరి భూమి వారికే ఉందని ఇప్పటికైనా యార రాజు తన రిజిస్ట్రేషన్ కాగితాలు తీసుకువచ్చి ఇరువురి పెద్దమనుసుల సమక్షంలో మాట్లాడి ఇద్దరం సమిష్టిగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



మంగపేట, ఫిబ్రవరి 16, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో 2006-2007 సంవత్సరం లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 18 సంవత్సరాల తర్వాత స్నేహితులు కలుసున్న సందర్భంగా తమ జ్ఞాపకాలను పంచుకుని భావోద్వేగాలకు లోనయ్యారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, జ్యోతి, లక్ష్మణ్, మైప శంకర్, భద్రయ్య, రవీందర్, నారాయణ్, రాజ మల్లయ్య, ప్రభాకర్, అశోక్, అంజి రెడ్డి, రంగ నాథ స్వామీ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్త కష్టంలో నేనుంటా

### పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి

దామెర సూర్య(మేజర్ న్యూస్) మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తాత కొమురయ్యని రోడ్డు ప్రమాదానికి గురికావడంతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఉదయ0 పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గండు రాము,మాజీ జెడ్పిటిసి కల్పనా కృష్ణమూర్తి, మండల బిఆర్ఎస్ నాయకులు దామెరుప్పుల శంకర్, గడ్డం సదానందం, కార్యకర్తలు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధుడిని

# ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు




పర్వతగిరి (ఫిబ్రవరి 17) సూర్యా న్యూస్ : అచేతనావస్థలో పడిఉన్న వృద్ధుడికి ఆపన్నహస్తన్ని అందించి మానవత్వాన్ని ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు చోటు బాయ్ పర్వతగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వ్యక్తపరి చారు. ఆదివారం సంగేము మండలం, ఎల్గూరురంగంపేట గ్రామంలో జరిగిన వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామ వాస్తవ్యులు నాంపెల్లి లక్ష్మణ్ కుమారుడి వివాహా మహోత్సవ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో వర్ధన్నపేటకు వస్తున్న క్రమంలో సంగేము మండలంలోని కాపుల కనపర్తి గ్రామ బస్టాండ్ వద్ద నిస్సహాస్థితిలో అచేతనావస్థలో పడి ఉన్న వృద్ధుడిని చూసిన వెంటనే వారు ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి హుటాహుటినా వృద్ధుడి వద్దకు వెళ్లి ఆకలితో అలమటిస్తూన్న వృద్ధుడికి బ్రెడ్ మరియు ఫ్రూట్స్ అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం ఆ వృద్ధుడీ వివరాలు అడుగగా అందరూ ఉండి ఒక అభాగ్యుడిలా చేయూత కోసం ఎదురుచూస్తున్న క్రమంలో మంచి మనస్సు, మానవత్వం కలిగిన ఏఎంసి చైర్మన్ వెంకటయ్య మరియు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు చోటు బాయ్ గార్లు మంచి మనస్సుతో ఆలోచించి హనుమకొండలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు చోటు బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సహృదయ అనాధ వృద్ధాశ్రమం లో ఆ వృద్ధుడిని చేర్పించుటకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి వారి దాతృత్వాన్ని చాటుకొని మానవత్వం చనిపోలేదు మా రూపంలో మానవత్వం బ్రతికే ఉందని నిరూపించారు.ఈ కార్యక్రమములో దేవస్థాన చైర్మన్ కమ్మగిని ప్రభాకర్ గౌడ్,పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి బాను,బిసి సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సథయ్య, కట్రియాల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్ ,మైనార్టీ నాయకులు శ్రీ వలిపాషా,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి



వాజేడు ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి జ్వరంతో చనిపోయిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సోయం వినీత్ 15 సం .ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ గత మూడు రోజుల నుంచి జ్వరం వచ్చినప్పటికీ ఆశ్రమ పాఠశాల వార్డెన్ గాని ప్రధాన ఉపాధ్యాయులు గాని పట్టించుకోకపోవడంతో తీవ్ర జ్వరంతో మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తూ ఆశ్రమ పాఠశాల ముందు ప్రాంతంలో ధర్నా చేపట్టారు.ఈ ధర్నాలో ఆదివాసి నాయకులు కోర్స నరసింహమూర్తి మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు అసౌకర్యాలు కల్పిస్తూ వారి అనారోగ్యానికి కారణం అవుతూ ,ఉపాధ్యాయులు ప్రవర్తిస్తున్నారని , విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్నారని, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు . అంతేకాకుండా మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పేరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడ్డే శరత్ , దాసరి సత్యనారాయణ, ఆదివాసి నాయకులు ఊకే శంకర్ ,మరియు పేరూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా

# మూడవ రోజు జలాధి, శయ్యాదివాసం

**ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన వేద పండితులు**

**నేడు ప్రతిష్ట మహోత్సవం**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**నేడు ప్రతిష్టకు హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



గణపురం రూరల్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ సీతారామాంజనేయ వేణుగోపాలస్వామి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారం జలాధివాసం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7-30లకు సుప్రభాతం ఆరాధన ద్వారతోరణ ధ్వజ కుంభ ఆరాధన శాంతిపాఠం విన్నపాలు నిత్యహవనము మూల మంత్ర మూర్తి మంత్ర మూర్తి మంత్ర హవనం సా6-గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం ద్వార తోరణ ద్వరకుంభ ఆరాధన మూర్తి కుంభ ఆరాధన అగ్నిముఖం తత్యన్యాసహోమం పూర్ణహుతి దాన్య ఫల పుష్ప శయ్యాదివాసం మంత్ర స్థాపన ప్రసాద వితరణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నేడు సోమవారం ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకానున్నారు.





## ఇందిరను పరామర్శించిన

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 16,మేజర్ న్యూస్(సూర్య): టీపిసిసి ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర సోదరుడు కర్రోల భాస్కర్ ఇటీవల మరణించారు.ఈ సందర్భంగా ఆదివారం మాజీ ఉపముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సిద్ధిపేట జిల్లా చేర్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం సింగపురం ఇందిరను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయలు చైర్మన్ మారజోడు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహన ప్రమాదంలో వ్యక్తి మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు



మంగపేట, ఫిబ్రవరి 16, సూర్య (మేజర్ న్యూస్):వాహన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థుల కథనం ప్రకారం మండలంలోని కొత్తమల్లూరు గ్రామానికి చెందిన మాటూరి హన్మంతరావు(52), తన తోడళ్లుడుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గీసురెల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో దుగినేపల్లి చేగర్శల మధ్య మణుగూరు నుండి మంగపేట వైపు వస్తున్న లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో తన తోడల్లుడు మునిగెల నాగేశ్వరరావుకు తీవ్రగాయాలు కాగా మణుగూరులోని ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించినట్టు పేర్కొన్నారు. మృతునికి శంకరమ్మ, వరలక్ష్మీ అనే ఇద్దరు భార్యలు, జగదీశ్, శరత్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.



## ఆదర్శ రైతు వరికెల

## కిషన్ రావుకు ఘన సన్మానం



నడి కూడ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య:ఆకాశవాణి వరంగల్ కేంద్రం లో కిసాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గత 20 సంవత్సరాలుగా నడికుడ మండలం నర్సక్క పల్లి గ్రామంలో వ్యవసాయం చేస్తూ, వివిధ పంటలు పండిస్తూ, అధిక దిగుబడి సాధిస్తున్న ఆదర్శ రైతు వరికెల కిషన్ రావుకు ఆకాశవాణి వరంగల్ కేంద్రం ప్రోగ్రామ్ హెడ్ ఇల్లందుల రవికుమార్, వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారులు కే.అనురాధ, ప్రధాన శాస్త్రవేత్త దిలీప్ కుమార్, జి డబ్ల్యు ఎం సి ఉద్యానవన శాఖ అధికారి రమేష్ లు మేమంటో , ప్రశంసా పత్రం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి వరంగల్ కేంద్రం ప్రోగ్రామ్ హెడ్ ఇల్లందుల రవికుమార్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం చేయడమే కాకుండా వరి,పత్తి,మిర్చి, మొక్కజొన్న వంటి పంటల్లో అధిక దిగుబడి సాధించినందుకు గాను ఈ సన్మానం చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.వారితో పాటు వరికెల కిషన్ రావు కు బంధువులు, మిత్రులు, రైతులు శుభాకాంక్షలు తెలిపారు.

## సరోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## బీజేపీ మండల అధ్యక్షులు జానకి రావు



మంగపేట, ఫిబ్రవరి 16, సూర్య(మేజర్ న్యూస్):ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకి రావు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని బ్రాహ్మణపల్లి, చింతకుంట, తక్కెళ్ళ గూడెం, నిమ్మగూడెం, రామచంద్రుని పేటతో పాటు తదితర గ్రామాల్లోని టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడి సురేష్ పటేల్ , కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని రౌతు స్వర్ణలతాదేవి కిషోర్ దంపతుల కుమార్తె వైష్ణవి దేవిని నూతన వస్త్రాలంకరణ సందర్భంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ బి న్యూస్ వ్యవస్థాపకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు రేపాక రాజేందర్, రావి నరసింహారెడ్డి, ఎండి చోటి మియా, విడిదినేని అశోక్, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, మోటపోతుల శివ శంకర్ గౌడ్, వడ్లకొండ నారాయణ గౌడ్, సుంకరి సుధాకర్ రెడ్డి, పోశాల మహేష్ ఓదాకర్, తదితరులున్నారు.

### పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని

## జయప్రదం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య



మల్హర్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య :నేడు మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్ లో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని పట్ట భద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, యూత్ నాయకులు, ఎన్ఎస్.యూఐ కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మల్హర్రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్- నిజామాబాద్, ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డికి మద్దతుగా నిర్వహించే సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బీఆర్ఎస్ ఆద్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ



ములుగు రూరల్, ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జడ్పీ మాజీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గగా ఇంచార్జ్ బడే నాగజ్యోతి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరించారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కల అవసరం ఎంతో ఉందని, పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ములుగు ఇంచార్జ్ లంజపెల్లి ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్మి రమేష్ రెడ్డి. మాజీ మండల అధ్యక్షులు గరిగె రఘు. వేముల పెల్లి బిక్షపతి. మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి యూనిస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొమ్మినేని సురేష్ రెడ్డి, దేవర రాజు, విజయ, పుర్రె స్వరూప, కొమరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

### వృక్షర్చన కార్యక్రమంలో పాల్గొన్న

## మెట్టు శ్రీనివాస్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పుట్టిన రోజు ను పురస్కరించుకొని మాజి పార్లమెంటు సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ తో కలిసి జివిఆర్ పార్క్ హైదరాబాదు లో మొక్కలు నాటిన టి ఎస్ అర్ డి సి ఎక్స్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా రాష్ట్రంలోని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



కాజీపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు దర్గా కాజీపేట లోని ఇందిరానగర్ తూర్పాటి కుమార్ ఇంట్లో అక్రమంగా దాచి ఉంచిన 13 క్వింటానుల పిడిఎస్ బియ్యాన్ని మరియు 32,500 రూపాయల నగదును స్వాధీనపరుచుకున్నారు. దారిలో పట్టుకున్న పీడీఎస్ బియ్యం నగదును కాజీపేట పోలీసులకు అప్పజెప్పడం జరిగింది. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఏసిపి ఏ మధుసూదన్, ఇన్స్పెక్టర్ జి బాబులాల్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న రాజనాల శ్రీహరి




వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి16 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ లో జరిగిన పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి. అదివారం వరంగల్ లో తునుపునూరి సురేష్ కుమారుడి ని వివాహ వేడుకలకు రాజనాల శ్రీహరి, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన పలువురు వివాహ శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వధూవరులకు బిఆర్ఎస్ నాయకుల ఆశీర్వాదం



మల్హర్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్రావుపెల్లి గ్రామానికి చెందిన తోట లక్ష్మి - రవి దంపతుల కూతురు సుస్మిత-ప్రశాంత్ ల వివాహానికి మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తొగరి శ్రీనివాస్, జక్కుల లక్ష్మణ్, బండ రాజు కుమార్, తోట బాపు, రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన డాక్టర్ కాళి ప్రసాద్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి16 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ నగరంలో జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో ముల్క ప్రసాద్, చొక్కమ్ శ్రీనివాస్, కూతురు రాజు,పోగుల యాదగిరి,దామరొప్పుల చంద్రమౌళి,ఎండి రహంతుల్లా,ఎంబడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి



గణపురం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గాంధీనగర్ మైలారం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన మోటపోతుల రాజు (35) ఆదివారం సాయంత్రం తన సొంత ట్రాక్టర్ పై గ్రామం నుండి మైలారం గుట్ట వైపు వెళ్తుండగా మిషన్ భగీరథ రోడ్డు సమీపంలోకి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది దీంతో ట్రాక్టర్ కింద పడిన రాజు కాళ్లు నుజ్జు నుజ్జయ్యాయి. వెంటనే స్థానికులు పరకాల ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలోనే రాజు మృతి చెందాడు. మృతి చెందిన రాజుకు భార్య రజిత ముగ్గురు కుమారులున్నారు.



# మేడారంలో కొనసాగుతున్న భక్తుల సందడి



మేడారం/ములుగు రూరల్ , ఫిబ్రవరి 16 ( మేజర్ న్యూస్ సూర్య) : మేడారం మినీజాతర ముగిసనప్పటికీ అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో మేడారంకు తరలివచ్చారు. సెలవు దినం కావడంతో సుదూర ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని తల్లులను దర్శించుకున్నారు. ముందుగా జంపన్నవాగుకు చేరుకున్న భక్తులు వాగువద్ద ఏర్పాటు చేసిన నల్లాల వద్ద స్నానాలు చేసి తలనీలాలు సమర్పించుకున్న అనంతరం గద్దెలవద్దకు చేరుకొని తల్లులను దర్శించుకున్నారు. గిరిజన సాంప్రదాయం ప్రకారం పూజారులు భక్తులకు అమ్మవార్ల దర్శనం కల్పించారు. ఆదివారం రోజున సుమారు లక్ష మందికి పైగా భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని దేవదాయ శాఖ అధికారులు అంచనా వేశారు. సమ్మక్క సారలమ్మ నామస్మరణ చేస్తూ ఎత్తు బంగారంతో క్యూలైన్ల ద్వారా పసుపు కుంకుమలతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. నాలుగు రోజులుగా జాతరకు





వచ్చి ఇక్కడే ఉంటున్న భక్తులు కూడా ఈ రోజు పూజలు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు క్యూలైన్ల ద్వారా భక్తులను దర్శ నాలకు పంపించారు. మేడారంలో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# పెళ్లి అనేది ఒక పవిత్ర బంధం

### వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య) : పెళ్లి అనేది ఒక పవిత్ర బంధం అని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు మండల కేంద్రంలోని అశ్విని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెద్దగాని కళావతి సోమయ్య కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.వివాహం ఒక పవిత్ర బంధమని,నూతన దాంపత్య జీవితంలో వధూవరులు ఆనందంగా, సౌభాగ్యంగా జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను' అని తెలిపారు. నవ దంపతులు నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో సకల సౌభాగ్యాలతో విలసిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్ట్



అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి




నడి కూడ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ బంక్ లో నాణ్యమైన పెట్రోల్, డీజిల్ను వినియోగదారులకు అందించాలని నిర్వహులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నారం అడవుల్లో పెద్దపులి సంచారం

కాళేశ్వరం ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్ సూర్య): మహాదేవపూర్ రేంజ్ పరిధిలోని అడవుల్లో పెద్దపులి సంచారం కలవరపెడుతుంది. వారం రోజులుగా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అడవుల్లో తిరుగుతూ శుక్రవారం మహాదేపూర్ రేంజ్ లోకి ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. అటవీ శాఖ అధికారులు పులి జాడ కోసం అడవి అంత జల్లెడ పడుతున్నారు. కాళేశ్వరం పరిధిలోని అన్నారం అడవుల్లో పెద్దపులి పాదముద్రలను అధికారులు గుర్తించారు. శనివారం కాళేశ్వరం పరిధిలోని, అన్నారం, బీరాసాగర్ అడవుల్లో గ్రామస్తులకు పెద్దపులి కనబడడంతో భయాందో ళనలకు గురవుతున్నారు. దీంతో అటవీ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి అన్నారం బీరాసాగర్ అడవులను క్షుణంగా పరిశీలిస్తున్నారు. సమీప గ్రామ ప్రజలు , పశువుల కాపరులు అడవుల్లోకి వెళ్ళద్దని సూచించారు.

### ఏకశీల కాలేజీ విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన లెక్చరర్




వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి16 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఏకశిలా జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని తో లెక్చరర్ అసభ్యకరంగా ప్రవర్తించడంతో కాలేజ్ ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థిని కుటుంబ సభ్యులు.లెక్చరర్ రమేష్ నాతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని వరంగల్ కొత్తవాడ లో ఉన్న ఏకశీల కాలేజిలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తన తల్లి తండ్రులకు,కుటుంబ సభ్యులకు తెలియజేయడం తో విద్యార్థి ని కుటుంబ సభ్యులు లెక్చరర్ రమేష్ పై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టారు. కావాలనే కాలేజి యాజమాన్యం అతన్ని తప్పించే ప్రయత్నం చేస్తున్నారని,అతన్ని కాలేజి కి పిలిపించాలని కాలేజి ముందు కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు.అలాంటిది ఏమీ లేదని తప్పు చేస్తే ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని ఏకశిలా కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థినిపై జరిగిన సంఘటనకు కాలేజీ కమిటీ సభ్యులతో కలిసి చర్చించి ఏం జరిగిందనే పూర్తి విషయాలను వెల్లడిస్తామని కాలేజీ ప్రిన్సిపాల్ వివరించారు.ఇంకా కళాశాల యాజమాన్యం లేదా భాధితులు పిర్యాదు చేయలేదని ఆ తర్వాతే పూర్తి వివరాలు చర్యలు ఉంటాయని స్థానిక పోలీసులు తెలిపారు.

# సర్వే వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కాజీపేట సర్కిల్ కార్యాలయంలో సిటిజన్ సెంటర్ సందర్శన**

కాజీపేట ,ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: సర్వే వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఈనెల 16 నుండి 28 వరకు సర్వేలో పాల్గొనని, వివరాలు నమోదు చేసుకోని నగర వాసుల కోసం కుల గణన సర్వే కొనసాగుతున్నందున ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నమోదు తీరు పరిశీలన లో భాగం గా కమిషనర్ ఆదివారం కాజీపేట సర్కిల్-2 లో ఏర్పాటు చేసిన సిటిజన్ సర్వీస్ సెంటర్ ను సందర్శించి వివరాల నమోదు తీరును పరిశీలించారు. సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వాసులు సర్వేలో కచ్చితంగా పాల్గొనాలని ఇందుకోసం సర్వేలో పాల్గొనని వారికోసం ప్రభుత్వం తిరిగి అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని నగరవాసులు వినియోగించుకోవడానికి వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు తో పాటు బల్దియా వ్యాప్తంగా 8 కేంద్రాలలో వారి యొక్క వివరాలు సమర్పించేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey .cgg.gov.inసైట్ లో నింపి , సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందజేయవచ్చని అన్నారు. ప్రజలలో అవగాహన కోసం ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి సర్వేలో వివరాలు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్




రవీందర్, రెవెన్యూ అధికారి యూసుఫోద్దీన్, సూపరిండెంట్ అనిల్, ఆర్ ఐ లు దేవరాజ్, రజని ,బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు







# పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే**

కాజీపేట, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని బల్దియా బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు.హనుమకొండ హంటర్ రోడ్ లో గల మెడికోవర్ యాజమాన్యం మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ఆస్తి పన్ను రూ.7 లక్షల 23 వేల 289 చెక్ ను ఆదివారం ఖాజీపేట సర్కిల్ కార్యాలయంలో కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ బల్దియా వ్యాప్తం గా విద్యాసంస్థలు, హాస్పిటల్ లు వ్యాపార, వాణిజ్య సంస్థలు,గృహాలు ఆస్తి పన్నులు విధి గా సకాలంలో చెల్లించి నగర ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, రెవెన్యూ అధికారి యూసుఫోద్దీన్, సూపరిండెంట్ అనిల్, ఆర్ ఐ లు దేవరాజ్, రజని బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







# ఘోర రోడ్డు ప్రమాదం

**కామారెడ్డి పల్లె లో అశోక్ లైలాండ్ ను ఢీ కొట్టిన లారీ**

**అశోక్ లైలాండ్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్**

**పరారీలో లారీ డ్రైవర్**

పరకాల రూరల్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వాటర్ బాటిల్స్ తో పరకాలకు వస్తున్న అశోక్ లైలాండ్ వాహనాన్ని లారీ అతివేగంతో వచ్చి ఢీకొట్టడం జరిగింది. అశోక్ లైలాండ్ వాహనం నుజ్జునుజు కాగా వాహనంలో డ్రైవర్ బాదావత్ నవీన్ ఇరుక్కు పోవడం జరిగింది. పోలీసుల గ్రామస్తుల సహకారంతో డ్రైవర్ ను చాకచౌక్యంగా బయటకు తీసి వైద్య నిమిత్తం ఆస్పత్రికి తరలించడం జరిగింది. తీవ్ర గాయాల పాలైన వ్యక్తి ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందడం జరుగుచున్నది. ఢీ కొట్టిన లారీడైవర్ పరార్ కావడం జరిగింది లారీ నెంబర్ టీఎస్ 25 టీ 3669 లారీ పై డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో

# సోషల్ మీడియాదే కీలక పాత్ర

**కాంగ్రెస్ పార్టీకి వారధిగా నిలిచిన సోషల్ మీడియా**

**నా గెలుపులో భాగస్వామ్యమైన**

**ప్రతి సోషల్ మీడియా కార్యకర్తకు సమూచిత స్థానం**

**ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారలను తిప్పికొట్టాలి**

**రాష్ట్రంలోనే తొలి వినూత్న కార్యక్రమం చేపట్టిన వరంగల్ పశ్చిమ సోషల్ మీడియా సభ్యులు**

**కాఫీ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: గడిచిన పదేళ్ల ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా కార్యకర్తలు శక్తి వంచనలు లేకుండా పనిచేశారని, ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో సోషల్ మీడియా పాత్ర కీలకమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పార్లమెంట్సోషల్ మీడియాఇంచార్జ్ నేహాల్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా వారియర్స్ కాఫీ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు సోషల్ మీడియా పాత్ర కీలకంగా పనిచేసిందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి సామజిక మాధ్యమల ద్వారా కింది స్థానానికి చేరవేశారని నాయిని అన్నారు.పదేళ్లలో సామజిక మధ్యమాలలో పోస్ట్ లు చేస్తే కేసు లు పెట్టిన విషయాన్నీ గుర్తు చేశారు. కష్టకాలంలో పార్టీ ఎదుగుదలకు, ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసిన సోషల్ మీడియా కార్యకర్తలను తప్పకుండ శ్రమ కు తగిన ఫలితాలను అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. గత పాలకులు అక్రమంగా సంపాదించిన డబ్బులతో సోషల్ మీడియా సంస్థలు ఏర్పాటు చేసిప్రభుత్వం పై బురద జల్లే విష ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలి సారి వినూత్న తరహాలో కాఫీ విత్ ఎమ్మెల్యేకార్యక్రమం చేపట్టడం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఈ కార్యక్రమంఅన్ని నియోజకవర్గాల్లోచేపట్టే విధంగా రాష్ట్ర స్థాయిలో మాట్లాడుతానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికి సమూచిత స్థానము కల్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. సోషల్ మీడియాలో ఉత్సాహవంతులుగా ఉన్న వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. సమావేశంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈవి శ్రీనివాస్ రావు, డాక్టర్ నాయిని గోదా విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి రమేష్,వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి,పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ జీవన్ రెడ్డి,వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ హుస్సేన్, సోమ లక్ష్మి,పశ్చిమ నియోజకవర్గం నుండి భరత్ , చందు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి

పరకాల, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరకాల నియోజక వర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని,శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరి పై ఉండాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు







## తొలి సారి నమోదు చేసుకోని వారికి

# మరోసారి ఇంటింటి కులగణన సర్వే



వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 ,మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసుకో లేదో అటువంటి వారి కోసం మరోసారి నిర్వహిస్తున్న సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోనిపోచమ్మ మైదాన్, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, కరీమాబాద్ మీ సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి ఆయా కేంద్రాల్లో రిసర్వే లో నమోదు వివరాల తీరును, రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి ఫిబ్రవరి 28 వరకు సర్వేను నిర్వహిస్తారని తెలిపారు. ఇప్పటి వరకు కుల గణనలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే సర్వేలో నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం తిరిగి అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించు కోవడానికి వరంగల్ నగర వ్యాప్తంగా 3 ప్రజా పాలన సేవా కేంద్రాలైన పోచమ్మ మైదాన్ ఈ-సేవా కేంద్రం, కాశీ బుగ్గ సర్కిల్ ఆఫీస్ కేంద్రం, కరీమాబాద్ ఈ సేవా కేంద్రంలలో, నర్సంపేట తహసిల్ కార్యాలయంలో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిడబ్ల్యూఎంసీ వరంగల్ పరిధి లోని అన్ని వార్డులలో, నర్సంపేట మునిసిపల్ వార్డుల్లో స్వచ్ఛ ఆటోల ద్వారా, టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ఆయా వార్డులలో కుల గణనలో వివరాలు నమోదు చేసుకొని వారిని ప్రోత్సహించాలని సంధ్యారాణి అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040-211111111 కి ఫోన్ చేసి కూడా నమోదు చేయవచ్చన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలో, అలాగే ఆన్లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను





నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. లేదా ఆన్లైన్ సర్వే ఫారం ద్వారాhttps://seeepcsurvey.cgg.gov.inఎట్ లో నింపి మరియు సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తి వివరాలను ఇవ్వాలని ఆదనవు కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బల్దియా రెవిన్యూ అధికారి షాజాదిబేగం, పర్యవేక్షకులు హబీబుద్దీన్, ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన సందర్భంగా వృక్షార్చన

### కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటిన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ భూతల్లికి ఆకుపచ్చని చీర చుట్టిన మహనీయుడు, స్వరాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రైతుబంధు, కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు.

## మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు ఆదివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని తన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని, కేసీఆర్ గారే మళ్లీ





ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. నేడు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని, సాధ్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

## కాంగ్రెస్ నేత అనిల్




డోర్నకల్ ఫిబ్రవరి 16: మేజర్ న్యూస్ (సూర్య)పేదవారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందే ఉండే నాయకులు డోర్నకల్ మున్సిపాలిటీ పదోవార్డు కాంగ్రెస్ నాయకుడు మల్లం అనిల్ పేదవారికి తనకు ఉన్నంతలో ప్రతిసారి సహాయసహకారాలు అందిస్తూ ప్రజల్లో ఒకడిగా సొంత కుటుంబ సభ్యుడిలా సహాయాలు కొనసాగిస్తూ ప్రజాప్రతినిధిగా సేవలందించిన నాటి నుంచి నేటికి ఏదోరకంగా పేదలకు తోడ్పాటు అందిస్తున్నారు.తన వార్డు పరిధిలోని ప్రజలకు కూరగాయలు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి ఆకలి తీరుస్తున్నారు.పేద కుటుంబాలకు భరోసాగా నిలిచి ప్రజల మన్ననలను పొందుతున్నారు.

## పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

### -జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహ స్వామి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16,మేజర్ న్యూస్ (సూర్య ): బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులను మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ ఆడిటోరియంలో ఆదివారం ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా నరసింహస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వసతి గృహాలలో అత్యాధునిక వసతులు , సౌకర్యాలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, చదువుకున్న విద్యాసంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచిచారు, జిల్లా విద్యాశాఖ అధికారి సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ లో సబ్జెక్టు వారీగా అరేంజ్ చేయడం జరిగినది, ఇందులో భాగంగా సోషల్ సన్స్ కు ఓం ప్రకాష్ టిచర్ , మ్యాస్ కొరకు సదయ్య టిచర్ ,సోషల్ కొరకు వార్త అశోక్ టిచర్ ,అలాగే హిందీ కొరకు శ్రీధర్ టిచర్ ,ఇంగ్లీష్ కొరకు సత్యనారాయణ టీచర్, బయోసైన్స్ కొరకు రామ్మోహన్ గారిని తెలుగు కొరకు సురేష్, టిచర్ ను అరేంజ్ చేశారు.ఈ కార్యక్రమము పై పైన తెలిపిన సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ తో విజయవంతముగా పూర్తి చేయడమైనది.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారులు యాలాద్రి, వీరన్న, ఎల్ల స్వామి, శ్రీలత, రజిని, ధనలక్ష్మి, వెంకన్న, హిమబిందు, పూర్ణచందర్, 10వ తరగతి బాల బాలికలు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పై మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉంది



### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

### టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్

కేసముద్రం,ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి సేవా ఘడ్ వద్ద ఈ నెల 15న నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ కమిటీ చైర్మన్గా గిరిజన సాంప్రదాయ పద్ధతులలో గిరిజన ప్రజలతో భారీ ర్యాలీతో వెళ్లి సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తే, దీనిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మురళి నాయక్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలవాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు దస్రు నాయక్, కేసముద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ని అనంతాద్రి సేవా ఘడ్ వద్ద నిర్వహించిన సంతు సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ కమిటీ చైర్మన్ గా గిరిజన సాంప్రదాయ పద్ధతులలో గిరిజన ప్రజలతో భారీ ర్యాలీతో వెళ్లి సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తే దీనిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మురళి నాయక్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలవాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని,దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండి స్తున్నట్లు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు దస్రూ నాయక్, మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. మహబూబాబాద్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు 50 వేల పై చిలుకు మెజారిటీతో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అని, శంకర్ నాయక్ నువ్వు రెండు పర్యాయాలు పదివేల లోపు మెజార్టీతో గెలిచిన చరిత్రనీది అని, చందాలతో ,ప్రభుత్వ సిడిఎఫ్ నిధుల తో నిర్మించిన సంతు సేవాలాల్ గుడి ప్రాంగణం మొత్తం నా సొంత ఇల్లు కష్టార్జితం అని చెప్పడం సిగ్గుచేటని,ఆ భూమి మొత్తం ప్రభుత్వ భూమి అని,అక్రమంగా తీసుకున్న ఇంటి నెంబర్ ను సైతం ప్రభుత్వం రద్దు చేసినట్లు వారు ఆరోపించారు.సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి ఆ పరిసర ప్రాంతం మొత్తం గిరిజన జాతికి చెందినది గా, గుడి నిర్మాణం చేసి గిరిజన జాతికి అంకితం చేస్తానని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారని, దానిని జీర్ణించుకోలేని మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని వారు అన్నారు.ఇకనైనా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, లేనియెడల గిరిజన జాతి చేతిలో, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని వారు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, భూక్య వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు,మహమ్మద్ అయుబ్ ఖాన్,దామర కొండ ప్రవీణ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న, మహమ్మద్ తాజుద్దీన్, మహమ్మద్ నవాజ్ అహ్మద్,బాదావత్ సుమన్,బానోతు మహేష్, సేవల్, మెండు శేఖర్ రెడ్డి, తేజావత్ మహేష్,వీరు, తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామినిదర్శించుకున్నమాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి దంపతులు

నెల్లికుదురు ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనచేసిన అనంతరంఆదివారంమాజీ సర్పంచ్ బండారి మల్లయ్యదంపతులు,ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్ దంపతులు స్వామివారిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనిస్వామివారిని వేడుకున్నట్టుతెలిపారు.స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసి నూతన గుడిని నిర్మించినందుకుగౌడ కులస్తుల అందరిని అభినందించారు.ఆ స్వామి ఆశీస్సులతో గౌడ సంఘం మరింత అభివృద్ధి దిశగా ఎదగాలని ఆకాంక్షించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



దంతాలపల్లి ,ఫిబ్రవరి 16 (సూర్య న్యూస్):దంతాలపల్లి గ్రామానికి చెందిన చిలుముల సైదమ్మ భర్త లెట్ వెంకన్న దంపతుల కుమారుడు, పెద్దముప్పారం గ్రామానికి చెందిన గంగరబోయిన వెంకన్న - సాలమ్మ దంపతుల కుమార్తె చిలుముల సంపత్ - శివాని వివాహం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఆదివారం జరుగగా వివాహ వేడుకకు మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట నాయకులు మార్త శ్రీనివాస్,కళింగం, భద్రయ్య,సోమన్న,ఆంధ్రప్రభ రిపోర్టర్ కారుపోతుల రాము గౌడ్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కొండా సురేఖ







వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి16 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లాలో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి,నిండు నూరేళ్ళు కలిసి జీవించాలని నిండు మనసుతో ఆశీర్వదించిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

# పాలకుర్తిలో రోడ్డు ప్రమాదం













### బస్సు, లారీ ఢీ - పాన్ షాప్ లోకి చొచ్చుకుపోయిన లారీ

### పలువురికి గాయాలు - స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశం

పాలకుర్తి పిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లో ని రాజీవ్ చౌరస్తాలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, లారీ ఢీ కొనడం, లారీ ఆ రోడ్డు మీద ఉన్న పాన్ షాప్ లోకి చొచ్చుకుపోవడంతో పలువురికి గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి క్షతగాత్రులకు తగిన మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.తొర్రూరు నుండి జగద్గిరిగుట్ట వెళ్లే బస్సు, తిరుమలగిరి నుండి స్టేషన్ ఘనపూర్ కు భారీ లోడుతో వెళ్తున్న లారీ ఢీ కొన్నాయి. ఢీ కొన్న లారీ చౌరస్తాలో గల ఒక పాన్ షాప్ లోకి చొచ్చుకువెళ్ళింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలవగా, వారిని వెంటనే పాలకుర్తి దవాఖానకు తరలించారు. అందులో ఒక్కరు సీరియస్ గా వున్నట్లు సమాచారం. సీరియస్ గా వున్న వ్యక్తిని జనగామ జిల్లా దవాఖానకు తరలించారు. సంఘటన స్థలానికి పాలకుర్తి ఎస్ ఐ దూలం పవన్ కుమార్ తన సిబ్బంది తో చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**స్పందించిన ఎమ్మెల్యే**

రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్పందించి ఫోన్ ద్వారా పోలీసులు, వైద్యులతో మాట్లాడారు. అవసరమైతే క్షతగాత్రులను హైదరాబాద్ కు తరలించి మంచి వైద్యం అందించాలని, డాక్టర్లను ఆదేశించారు. క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం తరుపున కావాల్సిన సహాయం అందజేస్తామని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా, ఆ సమయంలో చౌరస్తాలో పెద్దగా జనం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని, లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. లారీ డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. అదేవిధంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు, అనంతరం పాన్ షాప్ యజమాని ఉమాకర్ ను కలిసి ధైర్యం చెప్పారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్ సూర్య):తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు, చనిపోయాడని తెలుసుకున్న మిత్రులు అతని కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక చేయూతనందించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన కాసగోని కిషోర్ కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. కిషోర్ తో కలిసి 10 వ తరగతి చదువుకున్న (1998-99) స్నేహితులు ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుని ఒకచోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ తోటి స్నేహితుడు కిషోర్ చనిపోయిన విషయాన్ని తెలుసుకొని బాధపడ్డారు. అతని కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.50 వేలు సేకరించి కిషోర్ తల్లికి ఆదివారం అందించారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్నేహితుడు మరణించి ఏళ్లు గడిచినా, అతని కుటుంబానికి మేమున్నామంటూ భరోసానిచ్చి, స్నేహానికి ఆదర్శంగా నిలిచారు. ఇందులో




పూర్వ ఉపాధ్యాయులు గూడ కోటేశ్వర్, వీరభద్రం, రాజయ్య, సారయ్య, స్నేహితులు భూపతి విజయ్, రేణ రజినీకాంత్, గూడ చంద్రశేఖర్, కృష్ణారెడ్డి ఉన్నారు.

### దుర్గమ్మ దేవి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు





పెద్దవంగర ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య)పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలో శ్రీ దుర్గమ్మ పండగకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు గంట్ల కుంట గ్రామం పై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీ నాయక్, మండలం పార్టీ అధ్యక్షుడు ఈదురి ఐలయ్య, మండల నాయకులు యాదగిరిరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు హరీష్, మరియు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### మిర్చికి మద్దతు ధర క్వింటాలుకు రూ.25 వేలు చెల్లించాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు



కేసముద్రం,ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): మిర్చికి మద్దతు ధర క్వింటాలుకు రూ.25 వేలు చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు మాట్లాడుతూ.. మిర్చికీ మద్దతు ధర క్వింటాకు రూ.25 వేలు ఇవ్వాలని, మార్క్ ఫెడ్, నాబార్డు సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరణలు చేసి, రైతులు,కార్మికులు, వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలకు సమాన వాటాలు దక్కేలాగా చర్యలు తీసు కోవాలని18వ,తారీకున మండల కేంద్రాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని,పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని నిరసనను వ్యక్తం చేయాలని పాపారావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న,చాగంటి కిషన్,అల్వుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న, నీరటి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ కే బహుజనుల మొదటి ప్రాధాన్యత ఓటు



**బీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు టి. చిరంజీవి**

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య,నల్లగొండ - వరంగల్ - ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్ల లో 90 శాతం ఓటర్లు బహుజనులనే ఉన్నారని బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బహుజనుల ఓటు బహుజన అభ్యర్థులకే వేయాలని బీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు టీ. చిరంజీవి పిలుపు నిచ్చారు.ఆదివారం నక్కల గుట్ట హరిత కాకతీయ హోటల్ నందు జరిగిన బీసీ మేధావుల సమావేశంలో " చిరంజీవులు మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే మన ప్రాధాన్యత ఓటును వేయాలని అందులో ఉపాధ్యాయుడిగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉండి విద్యారంగం, ఉపాధ్యాయ అధ్యాపక, ఆచార్యుల సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉన్న ఉన్నత వ్యక్తిత్వం కలిగిన బీసీ బిడ్డ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చారు , తెలంగాణ శాసనమండలిలో బహుజన గళం బహుజన బలానికి ప్రతినిధిగా మన సమస్యల సాధనకు సారధిగా వారధిగా మన అభ్యర్థి అయిన పూల రవీందర్ ను గెలిపించాలని పేర్కొన్నారు. బహుజన ఓటర్లందరూ మొదటి ప్రాధాన్యత ఓటు పూల రవీందర్ కు వేసి, తదుపరి ప్రాధాన్యత ఓటును కూడా మన బీసీ ,బహుజన అభ్యర్థులకే వేసి తెలంగాణలో బీసీల మరియు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల ఐక్యతను చాటి జనాభా ప్రాతిపదికన అనగా ఆనగారిన వర్గాలైన అధిక జనాభా గలిగిన బహుజనులకే రాజ్యాధికారం కావాలి అనే నినాదాన్ని బహుజన వాదాన్ని నిలిపేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే సరియైన వేదిక అన్నారు. విద్యా రంగంలో వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, డిగ్రీ కాలేజీ ఆచార్యులు, యూనివర్సిటీ ఆచార్యులు అందరూ ఆలోచించి బహుజన బిడ్డ అనుభవజ్ఞుడు, ఉత్తమ మూర్తిమత్వం కలిగిన మంచి వ్యక్తి అయిన పూల రవీందర్ ను గెలిపించి మన సత్తా చాటాలని బీసీ మేధావుల ఫోరం అధ్యక్షుడు టీ. చిరంజీవులు పిలుపునిచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





పాలకుర్తి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం చెన్నూరు జడ్.పి. హైస్కూల్ లో ఆదివారం లయన్స్ క్లబ్జనగామ చెన్నూరు లయన్స్ క్లబ్ కారుపోతుల వేణు అధ్యక్షతన జనగామ లయన్స్ కుందూరి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైఉచిత వైద్య మెగా శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ కార్నర్ బిక్షపతి నేతృత్వంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు సంబంధించిన పలు రకాల వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో వైద్య సేవలను ఏర్పాటు చేశామన్నారు. క్యాన్సర్ గుండె సంబంధిత టుడికో పరీక్షలు లివర్ స్కానింగ్ అలాగే ఆర్థోపెటిక్ దంత కంటి పరీక్షలు బిపి షుగర్ అన్ని రకాల వైద్య పరీక్షలు దాదాపు 1000 నుండి 1500 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు తో పాటు 50 లక్షల విలువగల స్కానింగ్ లు చేసి ఉచిత మందులను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి జోన్ చైర్మన్ బజ్జూరి వేణు, జిల్లా నాయకులు హరి కిషన్ రెడ్డి,రమణారెడ్డి,క్లబ్ కార్యదర్శి కారుపోతుల వెంకటయ్య, కోశాధికారి పుస్కూరి రమేష్, జనగాం క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి,చెన్నూరు క్లబ్ సభ్యులు నారగని ప్రభాకర్, పోతుగంటి నర్సయ్య,జంపాల అంజయ్య,దొంతమల్ల గణేష్, మూల మహేష్,నంగునూరి సోమేశ్వర్,కారుపోతుల శ్రీనివాస్,మాదాసు హరీష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన మాజీ ఎంపీ





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16,.మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారాస అధినేత, రైతుబంధు, హరిత స్వాప్నికుడు కేసీఆర్ జన్మదినం సందర్భంగాభారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు మహబూబాబాద్ లో మొక్కలు నాటి వృక్షార్చన కార్యక్రమంలో భారస జిల్లాఅధ్యక్షురాలు మహబూబాబాద్ మాజీపార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ యంపి మాలోత్ కవితమాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కేసీఆర్ అభిమానులకు భారాస పార్టీ శ్రేణులకు వృక్షార్చనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామన ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి కేసీఆర్ కి పుట్టినరోజు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలోభారాస నాయకులుముత్యం వెంకన్న గౌడ్,జిల్లా పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యులుమహాబూబ్ పాషా,ఎండి సలీం,అసిఫ్ అలీ, జానీ,పొన్నాల యుగేందర్,మానాది రాజేష్,బాణోత్ రాము నాయక్,బండమీద సంపత్,జెశ్వంత్ గౌడ్,ప్రశాంత్, అమీర్, ఉదయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి





ధర్మసాగర్ ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్) వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన బాల భద్ర రాజమౌళి కుమార్తె వివాహానికి, మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ నందు గూడూరు మాజీ జెడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి కుమార్తె వివాహానికి, ధర్మసాగర్ గ్రామస్థులు మాచర్ల రాజు నివాసంలో వారి కుమార్తె వివాహానికి, ఎలుకుర్తి రోడ్ లోని టీఆర్ ఫామ్స్ రిసార్ట్స్ నందు ధర్మసాగర్ వాస్తవ్యులు టేకుమట్ల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి, భీమారంలోకి తులసి గార్డెన్ నందు ధర్మసాగర్ మండలం ఏలకుర్తి గ్రామానికి చెందిన మాచర్ల కొమురయ్య గౌడ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సేవాలాల్ మహారాజ్ బోధనలను బంజారా పౌరులు విధిగా పాటించాలి






### -ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్

### -ఘనంగా శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16,మేజర్ న్యూస్ (సూర్య ):శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను బంజారా పౌరులు విధిగా పాటించాలని ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ సూచించారు.మహబూబాబాద్ మండలం లోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బిచ్య నాయక్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని, అన్నదాన కార్యక్రమాన్ని సేవాలాల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బాల్యం నుండి బ్రహ్మచారిగా ఉంటూ బంజారా సమాజం కోసం, జంతుబలి, మద్యం ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ జగదాంబ మాతను కొలవాలని ఊరు రా తిరుగుతూ బంజారాలకు హిత బోధ చేసేవార ని గొప్పతనాన్ని బంజారా సోదరులకు వివరించారు. సేవాలాల్ హిందూ ధర్మం గొప్పతనం గురించి బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుని గా భావిస్తారు. అమ్మ భవాని అమ్మను పూజించాలని, కానీ ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలను బంజారా పౌరులు విధిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడ లక్ష్మన్ నాయక్,గుగులోత్ నరేష్, భానోత్ వెంకన్న,బానోత్ జహీందర్,బానోత్ శశి,ఇస్లావత్ కేశ్య ,భానోత్ భానుచందర్, భానోత్ వీరన్న ,బోడ సురేష్ ,మహమ్మద్ షకీల్ అహ్మద్, బానోత్ తిరుపతి, బానోత్ వెంకటేష్ , పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడి చేతులు నరికిన దుండగులను కఠినంగా శిక్షించాలి: ఎంపీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జట్టి రవికుమార్

జఫర్ గడ్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: తమిళనాడులో దళిత యువకుడి చేతులు నరికిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎంపీపీఎస్ నువ్వ వ్యవస్థాపక అధ్యక్షులు జట్టి రవి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని శివగంగా జిల్లా మానామదురై డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరము చదువుతున్న దళిత విద్యార్థి అయ్యస్వామి మా ముందు బుల్లెట్ బండి నడుపుతాడ అంటూ జీర్ణించుకోలేక చేతులు నరికిన ఆదిపత్య కులాల తోటి విద్యార్థులు వినోద్, ఆదిఈశ్వరం, వల్లారాస్, లను అత్యంత కఠినంగా శిక్షించాలని, అలాగే జాతీయ ఎస్సీ కమీషన్ వెంటనే స్పందించి భాదిత కుటుంబాన్ని సందర్శించాలని, ఇలాంటి పిరికి చర్యలకు పాల్పడ్డ వారిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ప్రకారం కఠినంగా శిక్షించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను మహాజన ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జట్టి



రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ ఆదునిక యుగంలో చదువుకునే విద్యార్థులల్లో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొందంటే సభ్య సమాజం ఎటువైపు నడుస్తుందో ప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.కనీస మానవీయ కోణాన్ని మరచే మనువాద బావజాలానికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తు తరాల ఉనికి ప్రశ్నార్థకంగా మారబోతుందని ఇలాంటి దుశ్చర్యలు ఇకపై పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి నిందితులకు కఠిన శిక్షలు వేసి భాదిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆయన కోరారు.